
అది వర్షాకాలవ్ు! అయితేనేం ఒక్క వర్షపు చుక్కైనా నేల రాలడం లేదు! పోనీ చీకటి పడుతోంది గదా వాతావరణమైనా చల్లబడుతుందంటే అదీ లేదు.

పైగా తెగ ఉక్క- వళ్ళంతా గుబగుబలాడించేస్తోంది. మేడ మీద ఆరుబయలులోకి వెడితే గాలైనా వస్తుందేమో! ఏమీ తెలియనప్పుడు దిక్కులు చూడ్డం, ఏమీ తోచనప్పుడు ఆకాశం కేసి చూడ్డం నాకలవాటు!




ఆకాశం రాజ దర్బారులా వుంది. చిన్ని కన్నయ్య దొంగిలించిన వెన్న ముద్దలా చంద్రుడు ముద్దొస్తున్నాడు. చుక్కలతో కొలువుదీరి వున్నాడు. భువన విజయంలో ఆసీనులైన అష్ట దిగ్గజాల్లా తారలు ప్రకాశిస్తున్నాయి. "మీరలా ఆకాశంకేసి చూస్తూ, తన్మయత్వంలో పడిపోతే బోజనానికి ఆలస్యం అయిపోతుంది. ఇంతలో కరెంటు పోయిందంటే ఇహ ఇంతే సంగతులు - ఈ ఉక్కలో తల తిక్కమొదలై అన్నం అసలు నోట బెట్టరు. పదండి! వడ్డిస్తున్నా!" ఇలా వడ్డించడంలో నా శ్రీమతి రాసిలోనే గాక వాసిలో కూడా కదుంగదు సమర్థురాలు!


# వ్యసన విముక్తి

—సి. ఆత్రేయ

అన్నం తింటూ పిల్లలతో కబుర్లు చెపుతున్నాను. నా దైనందిన జీవితంలో కుటుంబంతో సరదాగా గడిపే సమయం అదొక్కటే! ఇంతలో తలుపు చప్పుడయింది. మా నవ్వుల పువ్వులు వాడిపోయాయి. మధ్య తలుపులు, కర్టెను వేసి, నా శ్రీమతి వాకిటి తలుపులు తీయడానికి వెళ్ళింది. వెళ్ళినమనిషి ఒక పట్టాన రాదేం! నిమిషాలు గడిచి పోతున్నాయి నిశ్శబ్దంతో. మా పిల్లల్లో ఉత్కంఠ పెరిగిపోతోంది. నేను త్వరగా భోజనం ముగిద్దామని మజ్జిగన్నం బదులు మజ్జిగ తాగెయ్యడానికి సిద్ధ పడ్డాను. ఇంతలో మా వాడు వుండబట్టలేక లేచి తిన్నగా అంగలు వేసుకుంటూ వెళ్ళి వార్త మోసుకొచ్చాడు. ఎవరో స్త్రీ ఏడుస్తూ ఏదో చెపుతూందట వాళ్ళ అమ్మతో. చెయ్యి కడుక్కుని లేచి ఇవతలికొచ్చాను. "ఎవరమ్మా ఆవిడ! ఎందుకు ఏడుస్తోంది" లోపలికి వచ్చిన వాళ్ళ అమ్మను మావాడు అడిగాడు. తలెత్తి చూశాను. మా ఆవిడ



గితమాల క్యాసెట గెలుపొందిన కార్టూన




ముఖమంతా కారుమబ్బులు కమ్మిన మసక చంద్రుడిలా వుంది. ఇహ పిడుగులు పడ్డం, వర్షం రావడమే తరువాయి. కాని వాతావరణాన్ని బట్టిమాస్తే ఎటూ చెప్పలేము. ఇంతవరకూ ఉక్క బయటే పోస్తూందనుకున్నాను గానీ, ఇప్పుడు లోపల లోలోపల మస్తిష్కపు పొరల్లో ఉక్కపోస్తోంది.

నీరవ నిశ్శబ్దం కిటికీలు మూసిన గదిలో తాపులు తిన్న పిల్లిలా మ్యావు మ్యావు అనకుండానే గెంతుతోంది. ఈ నిశ్శబ్ద మార్జాలానికి నా శ్రీమతి గంట కట్టింది. "పాపం ఆవిడ వంటి నిండా రక్తపు మరకలేనండీ! ముఖం మీద కూడా గాయాలే! రక్తం చారలు కట్టింది. ఇదంతా ఆవిడ భర్త చేసిన నిర్వాకమేనట ... అతను మీకు తెలుసటగా ... అలా మాస్తారేమండీ—ఆమె పతి దేవుడు మీ ఆఫీసులోనే ఉద్యోగం వెలగబెడుతున్నాడటగా! ఇన్ సెన్ టివ్ ఇంకేవేవో పేమెంట్లు ఈ రోజిచ్చారటగా! పీకమొయ్యా తాగి, సాయంత్రం అయ్యే సరికి తూలుతూ, ఇంటికి వచ్చి వాకిట్లో డ్రైనేజీ కాలవలో పడిపోయాడట! తనొక్కత్తె అతగాణ్ణి లేవదీసి ఇంట్లోకి నడిపించుకు వస్తుంటే మళ్ళీ పడిపోయాడ్ట! ఇహ లాభం లేదనుకొని, వీథిలో నలుగుర్ని పిలిచి అతన్ని లోపలికి మోసుకొచ్చి పడేసింది. పాపం! వీథిలో నలుగురిలోను అవమానం పాలయ్యింది. ఇంట్లోకి వచ్చి కుమిలి కుమిలి ఏడుస్తోంది!"

"మరి ఆమె వంటినిండా గాయాలన్నావ్" మా ఆవిణ్ణే నిలదీసి అడిగాను.

"అవునండి! ఓ అరగంటలో అతను లేచాడ్ట. అతను వాకిట్లో సైడు కాలవలో పడిపోవడం దగ్గర నుంచి జరిగిందంతా అతనికి చెప్పిందట! అతని వంటి మీద అంటుకున్న మురికి, బురద తుడిచేయడం మొదలెట్టిందట! అంతే అతగాడు ఒంటికాలిమీద లేచి, ఆవిణ్ణే నానా తిట్లు తిడుతూ పాత కుర్చీ కాలు మేకుతో సహా ఊడబెరికి దానితో ఆమెను చితకబాదాడట! పాపం! సెప్టిక్ అవుతుందో ఏమో... ఆమె కంటి కింద గాయం కూడా రక్తం చిమ్ముతోందండీ!"

"అయ్యో పాపం! నువ్వు ఆమెను తీసుకుని నర్సింగ్ హోంకు పద! నేనూ వస్తాను"

"ఆమె ఇక్కడుంటేగా, తీసుకు వెళ్ళడానికి! వెళ్ళి పోయింది!"

ఈ మాట విన్నారో, లేదో—మా ఇద్దరు పిల్లలూ ఊపిరి పీల్చుకుని డ్రాయింగ్ రూం లోకి వచ్చి టి.వి. ఆన్ చేసి, సీరియల్ చూడ్డం ప్రారంభించారు.

"ఇంతకూ ఆమె మనింటికి ఎందుకు వచ్చినట్టు? ఇంకేమైనా చెప్పిందా?"

"చెప్పిందండీ! ఆమెను చితక బాది, తన లాల్చీ రెండు జేబుల్లోంచి నాలుగు సంచులు తీసి—మళ్ళీ తాగాడట! అయినా అవేం సంచీలండీ! దిక్కుమాలిన సంచీలు!"

"వాటికేం! అవి దిక్కున్న సంచీలే! మన పాల పాకెట్ కంటె చిన్నవిగా జేబులో పెట్టుకోడానికి వీలుగా వుంటాయి. ఊ తరువాత?" "తప్పతాగి తల నేలమీద, కాళ్ళు మంచంమీద పడేసి, కళ్ళు తేలేశాడట. ఇప్పుడు నోట్లోంచి నురగలు వస్తున్నాయట—వాళ్ళది మనింటి మూడో వీథి మొదటిల్లే నటండి! గుర్తులు చెప్పి వెళ్ళింది—"

నేను వెంటనే నా సహోద్యోగి ఇల్లు వెతుక్కుంటూ వెళ్ళాను. ఇల్లంతా నిశ్శబ్దంగా, చిందర వందరగా హనుమ విడిచి వెళ్ళిన అశోకవనంలా వుంది. అతన్ని గుర్తు పట్టాను—రామేశ్వరం! క్షణం క్రితం వరకు గుర్రు పెట్టాడట. ఇప్పుడు అతని నోటి మీద నురగ చుట్టూ ఈగలు, దోమలు ముసురుతున్నాయి. పక్క వాటాల్లోని చాలా కిటికీలు మూసే వున్నాయి. తెరిచి వున్న ఒక కిటికీలోంచి మాత్రం—రెండు, మూడు జతల కళ్ళు తొంగి చూస్తున్నాయ్!

ఆటో డ్రైవర్ సాయంతో, రామేశ్వరం దేహాన్ని ఆటోలో వేసి, పక్క వీథిలో వున్న నర్సింగ్ హోంలో చేర్పించాను. సెలైను, ఇంజక్షను ఇచ్చారు. రామేశ్వరం రాత్రి రెండు గంటలకు మన స్పృహలోకి వచ్చాడు. నన్ను చూడ్డంతోటే, నిలువెల్లా కుంచించుకుపోయి, ముద్దాయిలా తల పక్కకి తిప్పేసుకున్నాడు. అతని భుజం మీద చెయ్యివేసి లేవదీసి అతణ్ణే, అతని శ్రీమతిని ఆటో ఎక్కించి, నేను ఇంటికి వచ్చేసరికి వేకువ మూడు కావస్తోంది. నా శ్రీమతి మేలుకునే వుంది. జరిగిందంతా విని, నిట్టూర్చి, పంపులో నీళ్ళు పట్టుకోవడానికి లేచి, బిందెలు సర్దడం ప్రారంభించింది.

మరుసటి రోజు మంగళవారం ఉదయం రామేశ్వరం డ్యూటీకి వచ్చాడు. లంచ్ టైములో నా గదికి వచ్చాడు. తనను క్షమించమన్నాడు. ఇంకెప్పుడూ తాగనన్నాడు. మధ్యాహ్నం మూడు గంటలకు షిఫ్టు దిగడంతోటే, ఆసుపత్రికి వచ్చి మా టీమును కలుస్తా నన్నాడు. ఆ టైముకు తన భార్యను కూడా రమ్మని చెప్తానన్నాడు.

** ** **

పదిహేను మాసాల నుంచి, ప్రతి మంగళవారం మధ్యాహ్నం మా ఆసుపత్రిలోను, మానవ వనరుల అభివృద్ధి శాఖ కార్యాలయంలోను కలుసుకుంటున్న మా డ్రగ్ ఎడిక్షన్ థెరపీ టీము ఆ రోజు క్లినిక్ లో చూసే కేసుల్లో రామేశ్వరం కేసును కూడా చర్చించింది.

రామేశ్వరం తండ్రి సోమేశ్వరం బాగా కలిగిన వాడు. ముగ్గురు కూతుళ్ళకు సలక్షణంగా పెళ్ళిళ్ళు చేసి, వున్న ఒక కొడుక్కి మంచి సంబంధం చేసి మిగిలిన ఆస్తి ఆరెకరాల పల్లపు భూమి, ఒక డాబా ఇల్లు అతని పేర రాశాడు. రామేశ్వరం ఐ.టి.ఐ. చదివి మంచి ట్రైనీగా అఖిల భారతస్థాయిలో రజత పతకం సంపాదించుకుని, పర్మనెంటు ఉద్యోగంలో చేరాడు. మంచి జీతంతో బాటు, ఆస్తి కూడా వుండడంతో జీవితంలో సుఖాల మెట్లెక్కుతుంటే నాలుగేళ్ళలో ఒక అమ్మాయి, ఒక అబ్బాయి కలిగారు. సరిగ్గా ఈ సమయంలోనే, రామేశ్వరానికి స్నేహితులు ఎక్కువయ్యారు. రామేశ్వరం ఒక చిన్న గ్రూపుకు నాయకుడయ్యాడు. గ్రూపు లీడర్ కావడానికి రామేశ్వరానికున్న అర్హతల్లా ఒక్కటే - అదే చేతినిండా డబ్బు, అది పొదుపు చేసుకునే అవసరం కనిపించకపోవడం. సాయంత్రం అయితే గ్రూపు సభ్యులంతా బార్ దగ్గర రెడీ అయి ఎవరికి కావలసింది వారు తాగి తందనాలాడేవారు.

ఇలాగే శృతిమించుతూ ఎనిమిదేళ్ళు గడిచాయి. రామేశ్వరం గ్రూపులో సభ్యులు ఎక్కువయ్యారు. కాని, సారా సముద్రంలో, బ్రాందీ మైకంలో, నాయకత్వం మత్తులో చేబదుళ్ళ సాలెగూళ్ళలో రామేశ్వరం పొలమూ, డాబా ఇల్లు మునిగిపోయాయి.

మొత్తం నలుగురు పిల్లల తండ్రి అయ్యాడు. తాగుడుకు డబ్బు లేకపోతే భార్య వంటి మీద నగలు, ఫర్నిచరు తిరిగి రాని విధంగా తాకట్టు పెట్టేశాడు. భార్య భూదేవిని మానసికంగా, దైహికంగాహింసించడం, పిల్లల్ని చీ కొట్టడం నిత్య కార్యక్రమం అయిపోయింది. అతని ఆరోగ్యమూ దెబ్బతింది. చేతులు వణకడం నానాటికీ పెరగసాగింది. కాళ్ళ నొప్పులు, కీళ్ళ బాధలు, ఎడ తెగని దగ్గు, గొంతులో మంట ఎక్కువయ్యాయి. వంట్లో నిస్త్రాణ, మనసులో నిస్పృహ, అనుమానాలు పెరిగాయి. ఆఫీసులో పై అధికారి, షాపులో సహోద్యోగులు హిత బోధచేశారు. అయిష్టంగానే ఓ మంగళవారం మద్యపాన నిరోధ చికిత్సా బృందాన్ని కలుసుకున్నారు రామేశ్వరం దంపతులు. నగరంలో ప్రసిద్ధ సైకియాట్రిస్ట్ ఒకరు,

మా ఆసుపత్రి సీనియర్ డాక్టర్ ఒకరు, మెడికో - సోషల్ వర్కర్ని నేను ఈ థెరపీ టీము సభ్యులం. రామేశ్వరం దంపతుల్ని ఈ బృందం రెండు వారాలు కలిసి, మానసికమైన, ఔషధపరమైన చికిత్స ప్రారంభించింది.

నాలుగు వారాల్లోనే రామేశ్వరం తాగుడు మానేశాడు. సాయంత్రం వేళల్లో సంతోషంగా ఇంట్లోనే గడుపుతున్నాడు. జీతం రాగానే ఇంటికి వచ్చి, అన్నీ పోగా, వికరంగా వచ్చిన 1200/- రూపాయిల్ని భార్య చేతిలో పోశాడు. ఇలా మూడు నెలలు సుఖంగా గడిచాయి. ఈ మధ్య రామేశ్వరం ప్రతి మంగళవారం థెరపీ టీమును కలుసుకోవడం లేదని తెలిసి అతని డిపార్ట్‌మెంట్‌లో విచారించాను. ఎక్కడికో కేంప్ వెళ్ళాడట. ఇరవై రోజుల తరువాత వచ్చాడన్నారు. అయితే మంగళవారం డాక్టర్ని కలుసుకో మన్నాం, కలుసుకోలేదు. విచారిస్తే [illegible] రోజులు సెలవు పెట్టి ఎక్కడికో పెళ్ళికి వెళ్ళాడన్నారు-అంతే! ఆ తరువాత రామేశ్వరం సతి భూదేవి మా ఇంటికి వచ్చి నా శ్రీమతిని కలిసినప్పుడే అన్ని విషయాలు తెలిశాయి.

** ** **

ఆ మంగళవారం రామేశ్వరం దంపతులు ఆసుపత్రికి వచ్చారు. మా టీములో ఎవ్వరూ రామేశ్వరానికి చేసిన వైద్యమూ, పెట్టిన ఖర్చూ బూడిదలో పోసిన పన్నీరయిందని అనలేదు. రామేశ్వరాన్ని సాదరంగా ఆహ్వానించాము. కూర్చో బెట్టాము. రామేశ్వరం పెద్ద నేరం చేసిన వాడిలా తల వంచేశాడు.

సైకియాట్రిస్ట్ అన్నారు "చూడు రామేశ్వరం! ఇలా నా వైపు చూడు! తాగుడు వ్యసనం లాంటిదని అంటారు కాని అది వ్యసనం కాదు ఒక వ్యాధి. "అన్ని యుద్ధాలకు మూలం మానవుని మస్తిష్కం" అన్న విధంగానే, ఈ మధ్య ప్రసిద్ధ వైద్య శాస్త్రజ్ఞులంతా ఏమంటున్నారంటే అన్ని దైహిక సంబంధమైన వ్యాధులకు మూలం మానవుని మనస్సు అని, మానసికంగా మానవుడు దృఢ చిత్తుడూ, సంకల్పసిద్ధుడు అయితే దైహిక సంబంధమైన అలవాట్లూ, వ్యాధులూ సులభంగా నయమవుతాయి, క్రమేపీ మటుమాయమవుతాయి.

"ఈ విధం గా చూస్తే, తాగుడు ఒక మానసిక రుగ్మత! అన్ని వ్యాధులూ నయం అయినట్టుగానే, ఇది కూడా నయం అవుతుంది. అయితే నీకు కావలసిందల్లా ఒక లక్ష్యం-ఒక సంకల్పం-ఒక వైద్య విధానం - ఇవన్నీ రోగ నిదానానికి విధానాలు. మూడు నెలలు తాగకుండా నువ్వు హాయిగా గడిపిన రోజులు గుర్తు చేసుకో! తాగితే తాత్కాలికంగా నీ మనసు రబ్బరు బెలూన్లా ఉత్సాహ పూరితం అవుతుంది కాని అదే సమయంలో నువ్వు చేసే పనులన్నింటిలోను అసమర్థుడి వౌతావు, నిర్వీర్యుడి వౌతావు. తాగుడు మానితే వాగుడు మానుతావు. జీవితాన్ని ఓ చెడుగుడు ఆటలా, సవాలుగా తీసుకుని, ఆరోగ్యాన్ని, సంతోషాన్ని పొందగలవు. నువ్వు తాగుడు మానేసిన మూడు నెలల్లోనూ సమాజంలో ఎంతగా గౌరవం, ఆదరణ పొందావో ఒక్కసారి గుర్తు చేసుకో."

ఇప్పుడు బృందంలోని సీనియర్ డాక్టర్ అందుకున్నారు. "చూడు రామేశ్వరం! ఆరు నెలల క్రితం నీ ఆరోగ్యం నేను అన్ని టెస్టులు చేసి పరీక్షించినప్పుడు చాలా దారుణంగా వుంది. టి.బి., జాండిస్ అన్నీ నీ శరీరంలో ప్రవేశించి నిన్ను కబళించడానికి ప్రయత్నిస్తున్నాయ్. నీ లివర్ దెబ్బతింది. నువ్వు మానసికంగా ఒక పారనాయిడ్ వయ్యావు. ప్రపంచంలో అందరినీ-ఆఖరికి నీ భార్యని సైతం అనుమానించి, హింసించే స్థితికి దిగజారావు!" సీనియర్ డాక్టర్ ఇలా అంటున్నప్పుడు రామేశ్వరం శ్రీమతి భూదేవి కళ్ళువత్తుకుంటూ మెడికో-సోషల్ వర్కర్ శ్యామలారాణి దగ్గరకు వచ్చి గొల్లుమంది. శ్యామలారాణి ఆమెను అనునయిస్తూ, కర్తవ్య బోధ చేసింది.

ఇప్పుడు నా వంతు వచ్చింది. రామేశ్వరం కళ్ళలోకి సూటిగా చూశాను. అతను ఇంతకు ముందులాగా అవమానంతో తల దించుకోలేదు. నా కళ్ళలోకి

## పురాణ కథల క్విజ్ -4 ఫలితాలు

| | |
|---|---|
| * మహతి అంటే | నారదుడి వీణ |
| * నైమిశారణ్యానికి ఆ పేరు ఎలా వచ్చింది? | నిమిషంలో శత్రుసంహారం జరిగిన ప్రాంతం కనుక |
| * సుశర్మ ఎవరు? | త్రిగర్త దేశాధిపతి |
| * విష్ణుమూర్తి వింటి పేరు? | శార్ఙ్గము |
| * కైకసి సూనుడు ఎవరు? | రావణాసురుడు |


1209 ఎంట్రీలు మా కార్యాలయానికి సకాలంలో చేరాయి. వీటిలో అన్నీ జవాబులూ సరిగ్గా వున్న కార్డుల సంఖ్య కేవలం 322. రెండవ ప్రశ్నకు దేవీ భాగవతాన్ని, స్కాంద, వరాహ పురాణాల్ని ఉటంకిస్తూ విభిన్నమైన జవాబులు చాలా మంచి రాశారు. ఎందరో పాఠకులు 'కైకసి సూనుడు' అన్నది పూర్తిగా పరిశీలించకుండా కైకేయి పుత్రుడు భరతుడు అని చెప్పేశారు.

అమితోత్సాహంతో ఈ క్విజ్‌లో పాల్గొంటున్న పాఠకులందరినీ అభినందిస్తూ మరోసారి మనవి చేస్తున్నాం- పోస్టు కార్డులు మాత్రమే వినియోగించండి. ప్రతి రెండు వందల ఎంట్రీలకు ఒకరు చొప్పున లాటరీ ద్వారా నిర్ణయించిన ఈ ఆరుగురు విజేతలకు గీతమాల (ప్రి-రికార్డెడ్ ఆడియో క్యాసెట్ డీలర్స్, విజయవాడ) సంస్థ తమ కానుకగా 'భారతంలో చిన్న కథలు' క్యాసెట్లను రిజిస్టర్డ్ పోస్టులో పంపుతుంది.

— ఎడిటర్

1. శ్రీమతి పి.ఎన్. రాజేశ్వరి, అరగొండ (చిత్తూరు జిల్లా)
2. శ్రీ దూర్వాసుల సరస్వతీశర్మ, పిప్పర (ప. గోదావరి జిల్లా)
3. శ్రీ కె.ఎస్.ఎస్. పట్నాయక్, హైదరాబాద్
4. శ్రీ కుమారి జి. కృష్ణవేణి, విజయవాడ
5. శ్రీ జి. భోగేశ్వరం, వెంకనపాలెం (నెల్లూరు జిల్లా)
6. శ్రీ పి. డేవిడ్, కడప

రావినూతల సువర్ణాకన్నన్ * నవల గాలిగోపురం * త్వరలో ప్రారంభం




మాస్తూ నా మాట వింటానికి సిద్ధపడుతున్నాడు. నేనన్నాను- "రామేశ్వరం! పనిలో మీ నైపుణ్యం అందరికీ తెలిసిందే! అయితే జీవితంలో తలనొప్పి రాని వాడు, తప్పు చేయనివాడు ఎవ్వడూ వుండడు! కాదంటారా? చూడండి-మీ తాగుడు వ్యాధికి ఈ మానసిక, దైహిక వైద్యం తిరుగులేనిది. మీరు మళ్ళీ నలుగురిలో తలెత్తుకు తిరగాలని మా కోరిక. అయితే 'తాగితే చెడిపోయేది నేను, నా సంసారమే కదా! మీకెందుకండీ బాధంతా' అని మీరు మమ్మల్ని నిలదీయొచ్చు. పరిశ్రమ పరంగా చూస్తే మీరు ఈ వ్యసనాన్ని విడిచి పెట్టకపోతే మీ ఆరోగ్యం పాడయి, ఫ్యాక్టరీకి రాలేరు. వచ్చినా, పనిలో మీ నైపుణ్యం చూపలేరు.పనిలో ఏకాగ్రత వుంటేనే కదా మీ నైపుణ్యం సార్థకం అయ్యేది! మీ కుటుంబం హాయిగా వుంటేనే మీరు షాపులో అత్యంత ఉత్సాహంతో పని చేస్తారు. మంచి వృత్తి శిక్షణ, మంచి పనితనం, చాలా అనుభవం వున్న మీ లాంటి కార్మిక సోదరులు ఈ రోగానికి బలైతే నష్టపోయే దెవరు!

"మొదట వ్యక్తిగతంగా మీరు, తరువాత మీ పైన ఆధారపడిన కుటుంబమూ, మీకు మంచి వృత్తి శిక్షణ నిచ్చిన సంస్థలు, కంపెనీలు, మీ పరిశ్రమ, మీ దేశం!" నా మాట నిలిచి పోయింది. కారణం రామేశ్వరం ప్రమాణం చేసి చెప్తున్నాడు- మళ్ళీ ఈ మానసిక, దైహిక చికిత్స చేయించుకుని బాగుపడతానని. వైద్యం మళ్ళీ మొదల యింది. ప్రతి వారం రామేశ్వరం దంపతులు ఆసు పత్రికి వస్తున్నారు. అనునిత్యం మా బృందం, ఆల్కహాలిక్స్ అనానిమస్ కార్యకర్తలు రామేశ్వరాన్ని కనిపెట్టి చూస్తున్నారు. అవసరమైన సలహా, సహాయం అందిస్తున్నారు.

** ** **

ఒక సంవత్సరం ఇట్టే గడిచిపోయింది. మళ్ళీ వర్షా కాలం వచ్చింది. నేను, నా పిల్లలు భోంచేస్తున్నాం. తలుపు చప్పుడయితే నా శ్రీమతి వెళ్ళి తలుపు తీసింది. అయిదు నిమిషాలు సస్పెన్స్. ఎవరొచ్చారో ఏమో! తొందరగా భోజనం ముగించాలి. "తొందర పడకండి" అంటూ నా శ్రీమతి ముఖంలో వెలుగుతో,చిరునవ్వుతో వస్తోంది. "ఇదిగో ఈ స్వీట్లు తినండి బాబాయిగారికి వ్వండంటూ భూదేవి తీసుకొచ్చింది"-వెనుకే చిరు నవ్వుతో చేతులు జోడించిన భూదేవి. ఇప్పుడు నా మనస్సు లోపల, బయటా అంతా వర్షం, హర్షం! ●

